కర్మన్‌ఘాట్ జిల్లా పరిషత్ హై స్కూల్లో పీఆర్‌టీయుటీఎస్ సభ్యత్వ నమోదు చేయిస్తున్న గోవర్ధన్ యాదవ్

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

చంపాపేట, జూలై 19: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ తెలిపారు. సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు కొండాయపల్లి నారాయణ గౌడ్, కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని చంపాపేట, సరూర్‌నగర్, కర్మన్‌ఘాట్, రాజీవ్‌గాంధీనగర్, మన్సూరాబాద్, బహదూర్‌గూడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల, బహదూర్‌గూడ సీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి సంఘం సభ్యత్వ నమోదు చేపట్టినట్లు శుక్రవారం కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం పీఆర్‌సీ ఫిట్మెంట్ ప్రకటించాలని, అంతే కాకుండా జీఓ నంబర్ 11,12ను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్ హెచ్ఎం పోస్టులు ఇవ్వాలని, వీటితో పాటు 10వేల పీఎస్‌హెచ్ఎం పోస్టులను ప్రకటించాలని, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న 5డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్, సంఘం కొత్తూరు మండల అధ్యక్షుడు విజయసాగర్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, వినయ్‌కుమార్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు కరెంట్ మీటర్లు ఇవ్వాలి

చంపాపేట డీఈ సురేశ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని ఇస్తున్న మోతిలాల్ నాయక్ తదితరులు

సైదాబాద్, జూలై 19: 30ఏండ్లుగా సింగరేణికాలనీలో గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజలందరికీ కరెంట్ మీటర్లు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో చంపాపేట సబ్‌స్టేషన్ విద్యుత్ డీఈ సురేశ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి కాలనీవాసులకు ప్రభుత్వ పరంగా ప్రతి ఇంటికి కరెంట్ మీటర్లు ఇవ్వాలని సేవాలాల్ బంజారా సంఘం, సింగరేణి కాలనీ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంనగర్ స్లమ్ ఏరియా 38వ వార్డు పెద్దలంతా కలిసి చంపాపేట డీఈ సురేశ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. 30 ఏండ్లుగా స్థానికంగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నామని, కొంతమంది పక్కా నిర్మాణాలు చేసుకోవటం జరిగిందని, 2005లో జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఇంటి నంబర్లు కేటాయించారని తెలిపారు. గ్యాస్, ఆధార్ కార్డులు ఇచ్చారు కానీ విద్యుత్ మీటర్లు కేటాయించటంలేదన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించకుంటే చంపాపేట డీఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం జంగయ్య, నాయకులు గణేశ్ నాయక్, దేవా నాయక్, మోహన్‌నాయక్, శాంతిబాయ్, హుస్సేనీ బాయ్, జయమ్మ, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరిదేవిగా అమ్మవారు.. ప్రత్యేక పూజలు

శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో అమ్మవారిని శాకాంబరిదేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మన్సూరాబాద్, జూలై 19: ఆషాఢ మాసం సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో అమ్మవారిని శాకాంబరి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ మాట్లాడుతూ ఆషాఢ మాసం ప్రతి శుక్రవారం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి రోజు ఆలయ ప్రాంగణంలో శ్రీలలితా సహస్రనామ పారాయణము పటించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలమురళీకృష్ణ, కమిటీ సభ్యులు యాదగిరి, హన్మంతరావు, రవి, మురళి, రమణమూర్తి, కృష్ణమూర్తి, సత్తి రెడ్డి, వినోద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ నాలా వద్ద రూ.6.7లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి. చిత్రంలో బస్తీ వాసులు గడ్డం నర్సింహ, సిద్దూ, సంతోష్, ఉదయ్, – మలక్‌పేట, జూలై 19

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ అంగన్‌వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు సుంచు పద్మిని ఆధ్వర్యంలో అంగన్‌వాడీ బాట అవగాహన ర్యాలీని విద్యార్థులతో నిర్వహించారు. ఆశావర్కర్ చంద్రకళ, సుక్కుబాయ్ పాల్గొన్నారు. – సైదాబాద్, జూలై 19

బ్యాంకులు ప్రజలకు ఆసరాగా నిలవాలి

తెలంగాణ ప్రభుత్వ అదనపు కార్యదర్శి సైదా

వనస్థలిపురం, జూలై 19: బ్యాంకులు, సొసైటీలు ప్రజల ఆర్థిక వ్యవస్థకు ఆసరాగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి వి.సైదా, జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకర మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొసైటీ బ్యాంకులకు ధీటుగా ప్రజలకు సేవలందించాలన్నారు. పేద, దిగవ మధ్యతరగతి మహిళలకు రుణాలు అందించాలని సూచించారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారికి సహాయంగా ఉండి, వారి ఉన్నతికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఈ సొసైటీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి రవీందర్, మరిపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కేవీ నరసింహారెడ్డి, కూరపాటి సాంబశివరాజు, సిబ్బంది, కోపరేటివ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

వైదేహినగర్‌లో శ్రీకర కోపరేటివ్ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ అదనపు కార్యదర్శి సైదా, జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ వెంకట్‌రెడ్డి తదితరులు

అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దామోదర్ గౌడ్

ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కందుకూరు, జూలై 19: ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్‌గౌడ్ కోరారు. పలువురు గ్రామస్తులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని పులిమామిడి రెవెన్యూ పరిధిలోని 77వ సర్వే నంబర్‌లో 7–13ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలిపారు. ఆ భూమిని ఫాం ల్యాండ్ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకొని గజాల చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమేశ్, శేఖర్, రవీందర్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల పట్టాలను అందజేయాలి

మన్సూరాబాద్, జూలై 19: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని శుక్రవారం ఆయన కార్యాలయంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ మర్యాద పూర్వకంగా కలుసుకుని పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడ సర్వే నం.58లో పెండింగ్ ఉన్న ఇండ్ల పట్టాలను త్వరితగతిన అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాగోల్, ఫతుల్లాగూడ, బండ్లగూడ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, పంగా శ్యామ్‌కుమార్, ప్రభాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సమతాపురి కాలనీలో దోమల నివారణ, సీజనల్ వ్యాధులపై మాట్లాడుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

చైతన్యపురిలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం, ఎంటమాలజీ విభాగం, తదితరులు

ఎల్బీనగర్, జూలై 19: సీజనల్, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్తపేట డివిజన్‌లోని మోహన్‌నగర్, సమతాపురి కాలనీల్లో దోమల నివారణ, సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అధికారులు మాధవరెడ్డి, నర్మద, జవాన్ లక్ష్మయ్య, కాలనీ అధ్యక్షుడు రవీందర్‌రావు, నరేందర్ రెడ్డి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌నగర్ గ్రామంలో..

మోహన్‌నగర్ గ్రామంలో దోమల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమంతో పాటు చిత్తారమ్మ దేవాలయం వద్ద స్వచ్ఛత కార్యక్రమాలను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి జీహెచ్ఎంసీ అధికారులు, ఎంటమాలజీ విభాగం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, కాలనీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతో పాటు బస్తీల్లోని రోడ్లు, ఇతర ప్రాంతాల్లో నీరు నిలువకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లోని పూల కుండీలు, టైర్లు, కొబ్బరిబోండాలు, ఇతర వస్తువుల్లో నీరు నిలువలేకుండా ప్రతి ఫ్రైడే డ్రైడేగా ఎంచుకుని క్లీనింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా చిత్తారమ్మ దేవాలయ ప్రాంగణంలో చెత్తను ఊడ్చి క్లీనింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ యాదవ్, యాదగిరి, ఎంటమాలజీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

చైతన్యపురి కాలనీలో..

చైతన్యపురి డివిజన్‌లోని చైతన్యపురి కాలనీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పాటు దోమల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లె కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి జవ్వాది రామారావు, రత్న, గణేశ్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రైమ్ అధికారులు నిల్.. నేరాలు ఫుల్

- హయత్‌నగర్ పీఎస్ పరిధిలో పెరుగుతున్న నేరాలు
- అసహనం వ్యక్తం చేస్తున్న ఫిర్యాదుదారులు

హయత్‌నగర్, జూలై 19: న్యాయం కోసం హయత్‌నగర్ పోలీసు స్టేషన్‌కు వెళ్తున్న బాధితులకు ఆ స్టేషన్‌లో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. ఇటీవల వరుసగా జరుగుతున్న చోరీలతో పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసు ఉన్నతాధికారుల నిర్లక్ష్యం.. స్థానిక పోలీసుల అలసత్వానికి ఫిర్యాదుదారులు అసహనానికి లోనవుతున్నారు. ఇటీవల హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజయ్ గుల్మోహర్ గేటెడ్ కమ్యూనిటీ హాల్, బొమ్మలగుడి సమీపంలో, మునగనూరు గ్రామాల్లో దాదాపు 20 ఇండ్లల్లో చోరీలు జరిగాయి. మునగనూరులోనే ఇత్తడిని పుత్తడిగా నమ్మించి బంగారు నగలు, మరో మహిళను నమ్మించిన దుండగులు రెండున్నర తులాల బంగారు గొలుసును ఎత్తుకుపోయారు. న్యాయం చేయాలంటూ బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ పోలీసు అధికారులు లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక బాధితులు ఇబ్బంది పడుతున్నారు.

డీఐ, డీఎస్ఐ పోస్టులు ఖాళీ..

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు నెల రోజులుగా డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇటీవల ఈ స్టేషన్ పరిధిలో నేరాలు పెరుగుతున్నాయి. బాధితులు న్యాయం కోసం వెళితే స్టేషన్‌లో క్రైమ్ అధికారులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులే.. క్రైమ్ బాధ్యతలను కూడా చూస్తున్నారు. క్రైమ్ విభాగం పోలీసులు లేకపోవడంతో నేరాలు ఎలా కట్టడి చేస్తారు.. నిందితులను ఎలా పట్టుకుంటారు.. బాధితులకు ఎలా న్యాయం చేస్తారంటూ ప్రజలు లబోదిబోమంటున్నారు.

మాకు న్యాయం చేయండి సారూ..?

గత నెల 25న ఓ బాధితుడి సెల్‌ఫోన్‌కు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. బాధితుడు ఆ మెసేజ్ ఓపెన్ చేయగానే అతడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 70 వేలు పోయాయి.

మునగనూరుకు చెందిన ఓ మహిళ ఇంటికి గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు స్కూటర్‌పై వచ్చారు. బంగారు ఆభరణాలకు పాలిష్ చేస్తామని నమ్మించి రెండున్నర తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన మరో మహిళా వద్ద ఇత్తడిని పుత్తడిగా నమ్మించి.. రూ.3 లక్షలు తీసుకుని పారిపోయారు. మునగనూరులో రెండు రోజుల కిందట మూడు ఇండ్ల తాళాలు పగులగొట్టిన దుండగులు నగలు, నగదును ఎత్తుకెళ్లారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్నా.. వెలుగులోకి రాకుండా దాచి పెడుతున్నారు. ఇప్పటికైనా రాచకొండ పోలీసు కమిషనర్, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు డీఐ, డీఎస్ఐలను నియమించి న్యాయం చేయాలంటూ బాధితులు కోరుతున్నారు.

హయత్‌నగర్‌లో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు, చిత్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్

మోకాళ్లపై మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

హయత్‌నగర్, జూలై 19: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కాంట్రాక్టును అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు అప్పగించడాన్ని నిరసిస్తూ అబ్దుల్లాపూర్‌మెట్ మండల మధ్యాహ్న భోజన కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తంచేశారు. శుక్రవారం కొనసాగుతున్న కార్మికుల దీక్షకు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మద్దతు తెలిపి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థకు అప్పగించి కార్మికుల పొట్టగొట్టడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఉమా, రమాదేవి, కవిత, రాధిక, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించే వరకు ఉద్యమం చేస్తాం

మాట్లాడుతున్న సీఐటీయూ కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్

కందుకూరు, జూలై 19 : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాస్, సీఐటీయూ కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ తెలిపారు. రిలే నిరాహార దీక్షలో భాగంగా కార్మికులు బతుకమ్మ ఆటలను ఆడి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సమయానికి భోజనం వండిపెట్టి వారి ఆకలి తీరుస్తున్న కార్మికులను ప్రభుత్వ పటిచుకోకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల బిల్లులను చెల్లించపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

పోస్టర్‌ను ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు

ఎల్బీనగర్, జూలై 19: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను చెల్లించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 22న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎల్బీనగర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు అరుణ్, కార్యదర్శి స్టాలిన్ కోరారు. సరూర్‌నగర్ జూనియర్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా రూ.8,214 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లు బకాయిలు ఉన్నాయన్నారు. వాటిని వెంటనే చెల్లించి విద్యార్థులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్‌యాదవ్, శ్రీకాంత్, నవీన్, ఉదయ్, సురేశ్, సాయి, శివ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే.. అసెంబ్లీని ముట్టడిస్తాం

కందుకూరు, జూలై 19: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లతో పాటు ఫీజు రిఎంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సిద్దు కోరారు. లేని పక్షంలో వేలాది మంది విద్యార్థులతో అసెంబ్లీని ముట్టడిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్, మండల నాయకులు వినోద్, సందీప్ యోగేందర్, శివ, అభిలాశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

బండ్లగూడలోని జీఎస్ఐ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న ఎస్ఐ ఎంప్లాయిస్ అసోసియేషన్, సివిల్ అకౌంట్ ఉద్యోగులు, పోస్టల్ ఉద్యోగులు

మన్సూరాబాద్, జూలై 19: కాన్ఫడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ పిలుపు మేరకు శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నాగోల్, బండ్లగూడలోని జీఎస్ఐ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో జీఎస్ఐ ఎంప్లాయిస్ అసోసియేషన్, సివిల్ అకౌంట్ ఉద్యోగులు, పోస్టల్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎనిమిదో వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించి ఉద్యోగుల న్యాయమైన కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాల్లో 5 శాతం పరిమితిని తొలగించి అన్ని విభాగాల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. పూర్తి పెన్షన్‌ను 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరాలకు చేయాలని.. 18 నెలల కరువుభత్యం వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐటీఐ చైర్మన్ అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కన్ఫడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రసూల్‌ఖాన్, మహేశ్, రమేశ్, శ్రీకాంత్ రావు, అమీర్‌ఖాన్, శంకర్‌సింఘ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జూలై 19: 11కేవీ ఫీడర్ల పరిధిలోని విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ తెలిపారు. ఆనంద్‌నగర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు, పల్టన్ పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు, జడ్జెస్ కాలనీ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4.30 వరకు, సదాత్‌నగర్ పరిధిలో ఉదయం 11 నుంచి 12.30 వరకు, మౌలాకా చిల్లా పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3.30 వరకు, ఎస్‌వీనగర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు, మూసారాంబాగ్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు, ఎస్‌బీఐ కాలనీ పరిధిలో 12 నుంచి 12.30 వరకు, అరుందతీ కాలనీ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 వరకు, జవహర్‌పురా పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.

సరూర్‌నగర్ అభివృద్ధే లక్ష్యం

ఆర్కేపురం, జూలై 19: అంబేద్కర్ నగర్ కాలనీ సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేటర్ అంబేద్కర్‌నగర్‌లో పర్యటించారు. అంబేద్కర్‌నగర్, రోడ్డు నం.1,3లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెద్దపూర బ్రహ్మయ్య, ఇడింపల్లి రమేశ్. – మన్సూరాబాద్, జూలై 19

త్వరితగతిన సమస్యలు పరిష్కరించండి

హయత్‌నగర్, జూలై 19: డివిజన్ పరిధిలోని ఆటోసాయి నగర్‌లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా హయత్‌నగర్ డివిజన్‌లోని ఆటోసాయినగర్‌లో స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో మంచినీటి, భూగర్భ డ్రైనేజీ పైపులైన్ ఒకవైపు ఉండటంతో తరచుగా కాలనీలో వాటర్ పొల్యుషన్ ఏర్పడి ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వెంటనే జలమండలి మేనేజర్‌తో చర్చించి కాలనీలో సమస్యను సత్వరమే పరిష్కరించేలా